


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 144 | గురువారం 3 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 144 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 3 THURSDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00

### కల్యాణి టీచర్ పాఠాలు...

## విద్యార్థిగా మారిన మంత్రి నారా లోకేశ్!

**ఆ సింగిల్ టీచర్ కృషికి మంత్రి లోకేశ్ ఫిదా**

**తన నివాసానికి ఆహ్వానించి అరుదైన సత్కారం!: 'షైనింగ్ టీచర్' పురస్కారం అందజేత**



అమరావతి: అది ఉండవల్లిలో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నివాసం... కానీ, ఇవాళ ఒక తరగతి గదిలా మారిపోయింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఓ విద్యార్థిలా మారిపోగా... ఒక ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ప్రభుత్వ బడుల బలోపేతంపై పాఠాలు చెప్పారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో ఎలాంటి మార్పులు తీసుకురావాలో వివరించారు. ఈ అరుదైన, స్ఫూర్తిదాయక సన్నివేశం మంత్రి నారా లోకేశ్ నివాసంలో ఆవిష్కృతమైంది. మూసివేత దశలో ఉన్న పాఠశాల రూపురేఖలు మార్చి, తన అంకితభావంతో ఆదర్శంగా నిలిపిన కర్నూలు జిల్లా ఉపాధ్యాయురాలు ఎం. కల్యాణి కుమారిని మంత్రి లోకేశ్ అసాధారణ రీతిలో గౌరవించారు. ఆమెకు 'షైనింగ్ టీచర్' పురస్కారం అందజేశారు.

**ఒంటి చేత్తో చరిత్ర.. స్ఫూర్తిదాయక ప్రస్థానం**

కర్నూలు జిల్లా, పత్తికొండ మండలం, జేఎం తండాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల. 2017లో కల్యాణి కుమారి అక్కడికి బదిలీపై వెళ్లేనాటికి, 14 మంది విద్యార్థుల నమోదు ఉంటే, బడికి వచ్చేది కేవలం ఇద్దరే. ఏ క్షణంలోనైనా మూతపడే ప్రమాదంలో ఉన్న ఆ బడిని ఆమె సవాలుగా స్వీకరించారు. 4వ పేజీలో

## ఏపీ కేడర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా!

- సర్వీస్ ఉండగానే ఐపీఎస్‌కు గుడ్ బై చెప్పిన సిద్ధార్థ్ కౌశల్
- డీజీపీకి రాజీనామా లేఖ పంపిన ఐపీఎస్ అధికారి
- వ్యక్తిగత కారణాల వల్లే రాజీనామా చేశానని వెల్లడి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ తన సర్వీసుకు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రెండు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో అందించిన సేవలకు ఆయన ముగింపు పలికారు. ఇది పూర్తిగా తన వ్యక్తిగత నిర్ణయమని, ఎలాంటి ఒత్తిళ్లు లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. చాలాకాలంగా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నానని సిద్ధార్థ్ కౌశల్ తన ప్రకటనలో తెలిపారు. తన భవిష్యత్ జీవిత లక్ష్యాలకు, కుటుంబ సభ్యుల ఆకాంక్షలకు అనుగుణంగానే సర్వీసు నుంచి వైదొలగుతున్నట్లు వివరించారు. కొన్ని మీడియా మాధ్యమాల్లో వస్తున్నట్లుగా వేధింపులు లేదా బాహ్య ఒత్తిళ్ల కారణంగా తాను రాజీనామా చేశానన్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "ఈ వార్తలు పూర్తిగా నిరాధారమైనవి, తప్పుదారి పట్టించేవి. నా నిర్ణయం పూర్తిగా స్వతంత్రమైనది, వ్యక్తిగతమైనది, స్వచ్ఛందమైనది" అని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేయడం ఒక గౌరవంగా భావిస్తున్నానని కౌశల్ పేర్కొన్నారు. "ఐపీఎస్ అధికారిగా పనిచేయడం నా జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన, విలువైన ప్రయాణం. నేను ఈ రాష్ట్రాన్ని ఎప్పుడూ నా సొంతిల్లుగానే భావించాను. ఇక్కడి ప్రజలు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానంలో ఉంటారు" అని ఆయన అన్నారు. తన వృత్తి జీవితంలో తనకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, సీనియర్ అధికారులకు, సహోద్యోగులకు, సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మీ మద్దతు, విశ్వాసమే నన్ను ఒక అధికారిగా, వ్యక్తిగా తీర్చిదిద్దాయి" అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ కొత్త మార్గాల్లో సమాజానికి సేవ చేస్తానని సిద్ధార్థ్ కౌశల్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2012 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన సిద్ధార్థ్ కౌశల్, గతంలో కృష్ణా, ప్రకాశం, వైఎస్సార్ కడప జిల్లాల ఎస్పీగా, రాష్ట్ర లా అండ్ ఆర్డర్ ఐజీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన తన అధికారిక ప్రకటనలో భవిష్యత్ ప్రణాళికల గురించి ఏమీ ప్రస్తావించనప్పటికీ, ఢిల్లీ కేంద్రంగా ఒక కార్పొరేట్ సంస్థలో చేరవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తలపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు.

### ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి..

## రైతులకు అండగా నిలుస్తాం: పవన్ కల్యాణ్



**లక్ష వ్యవసాయ కుంటలను రైతులకు అందుబాటులోకి తెచ్చామన్న పవన్** 4వ పేజీలో

**రైతుల సహకారంతోనే ఇది సాధ్యమయిందని ప్రశంస**

**కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని వ్యాఖ్య**

## ఏడాది కాలంగా ఇదే మా పాలసీ: సీఎం చంద్రబాబు

**కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన**

**దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ**

**ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు**

**స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం**

**అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయంతోనే సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు**

**విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని వెల్లడి**



అమరావతి: తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. బుధవారం నాడు కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు. "అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పులు తెచ్చి సంక్షేమం చేస్తామనడం సరైన పరిపాలన కాదు," అని ఆయన అన్నారు. అభివృద్ధి ద్వారా ఆదాయాన్ని సృష్టించి, దానిని సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడమే సరైన ఆర్థిక విధానమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే పాలసీని అనుసరిస్తోందని వివరించారు. 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో మొత్తం రూ. 1292 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని రహదారులన్నింటినీ సీసీ, బీటీ రోడ్లుగా మార్చనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోనే ఏడాదిగా సుపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళల కోసం 'దీపం 2.0' పథకాన్ని ప్రస్తావించారు. గతంలో తాము ప్రవేశపెట్టిన 'దీపం' పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పుడు 'దీపం 2.0' ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలోనూ వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో భాగంగానే ప్రజల ముందుకు వచ్చానని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

## కర్నూలు- విజయవాడ మధ్య ఇండిగో విమాన సర్వీసులు ప్రారంభం



దిల్లీ: కర్నూలు- విజయవాడ మధ్య ఇండిగో విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు దిల్లీ నుంచి వర్చువల్‌గా దీన్ని ప్రారంభించారు. వారానికి మూడు రోజులపాటు కర్నూలు- విజయవాడ మధ్య సర్వీసులను ఇండిగో సంస్థ నడపనుంది. త్వరలో ప్రతిరోజూ ఉండేలా చర్యలు తీసుకుంటామని రామ్మోహన్‌నాయుడు తెలిపారు. కర్నూలు నుంచి మిగిలిన ప్రాంతాలకు కూడా సర్వీసులు నడిపేలా చూస్తామన్నారు. విమాన సర్వీసుల ప్రారంభం సందర్భంగా కర్నూలులో మంత్రి టీజీ భరత్ తదితరులు ప్రయాణికులకు స్వాగతం పలికారు.

## 140 రోజుల తర్వాత జైలు నుంచి విడుదలైన వల్లభనేని వంశీ...



అమరావతి: గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ జైలు నుంచి విడుదలయ్యారు. ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన కేసులో నూజివీడు కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయడంతో, సుమారు 140 రోజుల తర్వాత ఆయన విజయవాడ సబ్ జైలు నుంచి బయటకు వచ్చారు. వివరాల్లోకి వెళితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వల్లభనేని వంశీపై మొత్తం 11 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల నేపథ్యంలోనే గత ఫిబ్రవరి 16న ఏపీ పోలీసులు ఆయన్ను హైదరాబాద్‌లో అరెస్టు చేసి జైలుకు తరలించారు. అప్పటి నుంచి జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఆయన, తన అరెస్టుపై న్యాయపోరాటం చేస్తూ వచ్చారు. తాజాగా ఇళ్ల పట్టాల కేసులో ఆయన పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన నూజివీడు న్యాయస్థానం, షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. దీంతో ఆయన విడుదలకు మార్గం సుగమమైంది. వంశీ విడుదల సందర్భంగా విజయవాడ జైలు వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఆయనకు స్వాగతం పలికేందుకు ఆయన భార్య పంకజ శ్రీతో పాటు వైసీపీ ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వీరిలో కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షుడు పేర్ని నాని, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మాజీ ఎమ్మెల్యేలు సింహాద్రి రమేష్, కైలే అనిల్, పెనమలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవభక్తుని చక్రవర్తి తదితరులు ఉన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు కూడా భారీగా చేరుకుని ఆయనకు మద్దతుగా నినాదాలు చేశారు.



రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# నరేంద్ర వర్మ సుపరిపాలనలో - తొలి అడుగు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 02: ప్రజల ఆకాంక్ష ప్రభుత్వానికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాపట్ల పట్టణం మూర్తి రక్షణ నగర్ తో పాటు, పిట్టలవాని పాలెం మండలం మంతెనవారి పాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సుపరిపాలనలో – తొలి అడుగు కార్యక్రమంలో నిర్వహించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వివరించారు. గత 5 ఏళ్ల వైకాపా పాలనలో నెరవేరటం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు అన్నారు. కూటమి విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తూ, ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణం, పిట్లవాణిపాలెం మండలం తెదేపా నాయకులు పాల్గొన్నారు.



# ప్రజలకు సుపరిపాలన అందుకోగలిగేది కూటమి ప్రభుత్వంతోనే : సలగల



రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 02: రాష్ట్ర ప్రజల చేత ఎన్నుకోబడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజల ప్రభుత్వంగా ప్రజల చేత పిలిపించుకుంటున్న కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరి పరిపాలన అందిస్తున్నారని బావుడా చైర్మన్, బాపట్ల జిల్లా టిడిపి అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు అన్నారు. తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అనేక ప్రాంతాలలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో ప్రజలకు అందిస్తూ ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది పాలన, సూపర్ 6 అమలుపై ప్రజలకు ప్రత్యక్షంగా వివరిస్తున్నామని, రానున్న నాలుగు సంవత్సరాలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంతో పాటు మరిన్ని పథకాల అమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుడతారని తెలిపారు.కూటమి పాలనలో వివక్ష లేకుండా పథకాలు అందుతున్నాయని ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వానికి,ఈ ప్రభుత్వానికి ఎంతో తేడా ఉందని ప్రతి ఇంటికి వెళుతుంటే కూటమి ప్రభుత్వంలో ఎంతో ధైర్యంగా సంతోషంగా ఉన్నామని ప్రజలు చెబుతున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రాక్షస పాలన నుండి సుపరిపాలనలోకి కూటమి ప్రభుత్వం తొలి అడుగు: గొట్టిపాటి రవికుమార్



రాయల్ జర్నలిజం(బల్లికురవ) జూలై 02: గత ప్రభుత్వం అనుసరించిన రాక్షస విధానాలకు తల్లడిల్లిన ప్రజలకు సుపరిపాలన అందించడంలో తొలి అడుగు విజయవంతంగా వేసిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బల్లికురవలో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. కార్యక్రమానికి వస్తున్న మంత్రి గుడిపాటి రవికుమార్ ను స్థానిక యువకులు టపాసులు కాలుస్తూ బ్యాండ్ మేళాలతో ఘనంగా ఆహ్వానించారు. 16 మంది చిరు వ్యాపారులకు తోపుడుబండ్లను పంపిణీ చేశారు.వికలాంగులకు మూడు చక్రాల స్కూటీ లను, వైదన రైతులకు వ్యవసాయపరంగా ఉపయోగపడే డోన్ ను పంపిణీ చేశారు.అనంతరం భారీ జనసందోహంతో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం అనుసరిస్తున్న విధానాలను అమలు చేసిన పథకాలను, రాబోయే రెండేళ్లలో యువతీ యువకులకు కల్పించపోయే ఉద్యోగ వివరాలను తెలియజేస్తూ తిరిగారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రూ. 50 నియోజకవర్గంలోని వివిధ రోడ్డను బాగు చేయించామని, కొత్తగా సిమెంట్ రోడ్లను నిర్మాణం చేయించామని తెలిపారు.ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పెన్షన్లను 4000లకు పెంచామని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు బడిబాట పట్టారో వాళ్ళందరికీ రూ. 15000 చొప్పున ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయబోతున్నారని తెలిపారు. పట్టణాలలో సమయానికి భోజనం అందగా ఇబ్బందుపడుతున్న వారికి అన్నా క్యాంటీన్ లను తిరిగి ప్రారంభించిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందన్నారు.రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలో అమలు చేయబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వ పాలన నియమాలకు భయపడి ఇతర రాష్ట్రాలకు వెళ్లిన కంపెనీలతో తిరిగి సంప్రదింపులు చేసి వాటిని రాష్ట్రంలో ఏర్పాటు చేయించి లక్షలాదిమంది యువతి యువకులకు ఉద్యోగుల కల్పనకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యామంత్రి నారా లోకేష్ లు నాంది పలుకుతున్నారని చెప్పారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నామని చెప్పారు. నిజమైన లబ్ధిదారులకు చేరే విధంగా ప్రతి ప్రభుత్వ అధికారి విధిగా కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, ఎంపీపీ బడుగు లక్ష్మి, మాది సొసైటీ అధ్యక్షుడు మల్లీనీడి గోవిందరావు, పావులూరి ఏడుకొండలు, యువ నాయకులు గొట్టిపాటి అనిల్ చౌదరి, పందిరి అంజిబాబు, తహసిల్దారు రవి నాయక్, ఎంపీడీవో కే. కుసుమకుమారి, శ్రీనివాసరావు, చల్లగుండ్ల నాగేశ్వరరావు, నాగబోయిన సింగారావు, గొట్టిపాటి కిషోర్ బాబు, నాగబోయిన రాజా, ధూళిపాళ్ల హనుమంతరావు, దరిశి రామస్వామి, గొట్టిపాటి శంకర్, వివిధ గ్రామాల నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# నాణ్యమైన వరి విత్తనాలతోనే అధిక దిగుబడులు సాధించుకోవచ్చు



రాయల్ జర్నలిజం(వేటపాలెం) జూలై 02: (హలో బాపట్ల) రైతులు నాణ్యమైన వరి విత్తనాలు ఎంపిక చేసుకొని, అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి ఎం.సరిత అన్నారు. బుధవారం దేశాయిపేట రెండు మరియు మూడు రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలుపు నివారణ పద్ధతులను గురించి రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా కౌలు రైతులు సిసిఆర్సి కార్డులను తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు పొందేందుకు అర్హత సాధించాలంటే ఈ పంట నమోదు తప్పనిసరి అని ఆమె తెలిపారు. డి ఏ పి , యూరియా ఇతర ఎరువులు వినియోగించే విషయంలో పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కావ్య, మనీషా, మరియు రైతులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలు సీజ్ చేస్తాం...




రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 02: వాహన యజమానులు డ్రైవర్లు నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే అటువంటి వాహనాలను సీజే చేయడం జరుగుతుందని మోటారు వాహనాల తనిఖీ అధికారి అంకమ్మ రావు అన్నారు. బాపట్ల కర్లపాలెం రహదారిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణం వద్ద అనేక కాలేజీ బస్సులను వాహనాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మోటార్ వాహనాల తనిఖీ అధికారి పరంధామయ్య రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలలు పున ప్రారంభమైన సందర్భంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. తనిఖీలలో ఫిట్నెస్ లేకపోయినా, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా, బస్సుల యొక్క పత్రాలు లేకపోయినా వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. బస్సులు నడిపే డ్రైవర్లు నిబంధనలు పాటించడంతోపాటు డ్రైవింగ్ విధి విధానాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ముందస్తుగా అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని, పాఠశాలలో కళాశాల బస్సులు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలన్నారు. ఈ తనిఖీలలో వాహనాల తనిఖీ అధికారి కిషోర్ బాబు ఉన్నారు.

# రైతులు స్వచ్ఛందంగా పొగాకు పంటకు క్రాప్ హాలిడే ప్రకటించాలి




రాయల్ జర్నలిజం(అద్దంకి) జూలై 02: రైతులు పొగాకు పంటను స్వచ్ఛందం గా విరమిస్తూ క్రాప్ హాలిడే ప్రకటించి పొగాకు ప్రత్యామ్నాయం గా అపరాలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని గోపాలపురం గ్రామం లో బుధవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు సాగు కు ప్రత్యామ్నాయం గా అపరాలు సాగు కొరకు ప్రభుత్వం ఉచితం గా కందులు, మినుములు సరఫరా చేస్తున్నదని తెలిపారు. అపరాల పంటలను సాగు చేసే రైతులు ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు ను సంప్రదించాలని కోరారు. మండల ఉద్యాన శాఖ అధికారిణి దీప్తి మాట్లాడుతూ ఉద్యాన శాఖ బిందు మరియు తుంపర సేద్య పరికరాలు రాయితీ పై అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సాధ్యమ్మవినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు,రేణుక, నాయకులు యర్రా రాఘవయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నం సహకారంతో జిల్లా లో పార్టీని మరింత బలోపేతం చేస్తాం: బంగారు బాబు




రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 02: భారతీయ జనతా పార్టీని బాపట్ల జిల్లాలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ సహకారంతో మరింత బలోపేతం చేస్తామని భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బంగారు బాబు అన్నారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, వెంకటరమణ ను పార్టీ పెద్దలు ఎంపిక చేసి బాపట్ల జిల్లాకు ప్రాముఖ్యత కలిగించారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ జిల్లాకు రెండు జాతీయ కౌన్సిల్ సభ్యులను కేటాయించి తమ బాధ్యత మరింత పెంచారని రానున్న రోజులలో ప్రతి నాయకుడు,కార్యకర్త సహాయ సహకారాలతో భారతీయ జనతా పార్టీని తిరుగులేని పార్టీగా తీర్చిదిద్ది ముందుకు నడుస్తామన్నారు. బాపట్ల జిల్లాలో అభివృద్ధి పనులు కోసం వివిధ కార్యాచరణల రూపొందిస్తున్నామని కుటమి ప్రభుత్వంతో జిల్లా ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి పరిశ్రమల స్థాపన కోసం భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బాల నారాయణ, రూరల్ అధ్యక్షుడు పేరిరెడ్డి, కే శ్రీనివాసరాజు, మణి యాదవ్, ఎం రమేష్ కుమార్, టి శ్రీనివాసరాజు, శ్రీహరి,షేక్ కరిముల్లా, పి రామకృష్ణ సాయి, కె.వి రామకృష్ణ, శ్రీనివాసరాజు,టీ గోపి తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# రియల్ ఏజెంట్లకు అండగా నిలుస్తా: వేగేశన



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 02: రియల్ ఎస్టేట్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు అన్నారు. బావపూరి రియల్ ఎస్టేట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్జీవో హెూం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు హాజరయ్యారు. ముందుగా ఏజెంట్లకు సమస్త తరఫున ఐడి కార్డులు అందజేయడంతో, 15 లక్షల రూపాయల తో కూడిన ఇన్సూరెన్స్ ధృవీకరణ పత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ ఏజెంట్లు బాధ్యతతో వ్యవహరిస్తూ స్థలాలు కొనుగోలు అమ్మకాలు జరిపే సమయాలలో తగు జాగ్రత్తలు తీసుకొని ముందుకు నడవాలన్నారు. రానున్న రోజుల్లో రియల్ ఎస్టేట్ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అందులో కీలకంగా ఉండే వ్యక్తులు ఏజెంట్లే అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను అసోసియేషన్ అధ్యక్షులు బొట్టు కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి పట్ట భద్రుల సంఘం ప్రత్యేక కృషి



రాయల్ జర్నలిజం(వేటపాలెం ) జూలై 02: గిరిజన ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి పట్ట బద్రుల సంఘం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రతి వెంకట సుబ్బారావు అన్నారు. బుధవారం మండలంలోని దేశాయిపేట పంచాయితీ ఐటిఐ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పట్టబద్దుల సంఘం ఆధ్వర్యంలో పలకలు, నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులలో విద్యపై ఆసక్తి పెంపొందించేందుకు వారిని ప్రోత్సహిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాఠశాలలోని 67 మంది విద్యార్థులకు ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించి నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ బట్ట మోహన్రావు, ప్రతి శరత్, శేఖర్ బాబు, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు మార్గరెట్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజులుగా ముస్లిం భక్తులు పీర్లకు పూజలు



రాయల్ జర్నలిజం(ఇంకొల్లు) జూలై 02: ఇంకొల్లు గ్రామ చావడిలో గత ఐదు రోజులుగా పీర్లకు ముస్లిం భక్తులు పూజా కార్యక్రమం లు నిర్వహిస్తున్నారు. డప్పు వాయిద్యాల మధ్య ఐదవ రోజు పీర్ల ఊరేగింపు ముస్లిం భక్తులు పీర్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాదాలను అందజేస్తున్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా కమిటీ ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ముస్లిం సోదరులు కనులు విందుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. కులమతాలకు అతీతంగా పీర్లు ను ప్రజలు దర్శించుకుంటున్నారు.

# సౌర విద్యుత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 02: సూర్య ఘర్ పథకం నమోదు పెంచాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సూర్య ఘర్ పథకం, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలుపై మండల స్థాయి అధికారులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ప్రజలందరికీ సూర్య ఘర్ పథకం కింద సౌర విద్యుత్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలను విస్తృతంగా చైతన్య పరచాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక, దరఖాస్తుల నమోదు, రుణ సదుపాయం, యూనిట్ రౌండింగ్ పై సెర్ప్, మెప్మా సిబ్బంది పర్యవేక్షణ ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతోనే పురోగతి సాధ్యమన్నారు. చుండూరు, చీరాల, చినగంజాం మండలాల్లో సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి సాధించడంపై కలెక్టర్ అభినందించారు. కొరిశపాడు, యద్దనపూడి మండలాలలో పురోగతి తక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయడం లేదా అంటూ నిలదీశారు. బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించాలని సూచించారు. యూనిట్లు వేగంగా గ్రౌండింగ్ అయ్యేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రహదారుల వెంట చెత్త లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. నిబంధనల ప్రకారం కాకుండా చెత్తను ఇష్టం వచ్చినట్లు డంపు చేస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చెత్తను కాల్చడం, రహదారుల వెంట చెత్తను డంప్ చేయడం సరైనది కాదన్నారు. నిబంధనల ప్రకారం చెత్త సంపద కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలన్నారు. తడి, పొడి చెత్త విభజించడం ప్రతి ఇంటి వద్ద నుంచే జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భూమిలో కుళ్లిపోయే చెత్తను వేరుగా, గాజు, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి చెత్త నుంచి సంపద సృష్టించే ప్రక్రియ చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రక్షాళన జరగాలన్నారు. ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకుని, నిబంధనల ప్రకారం చెత్తను తొలగిస్తూ పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు. నిర్లిప్తంగా వ్యవహరిస్తే వారిపై క్రమ శిక్షణ చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఈఓపిఆర్డీలు, సెర్ప్, మెప్మా అధికారులు, పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణా కట్టడికే చెక్ పోస్ట్ లు



రాయల్ జర్నలిజం(వేటపాలెం) జూలై 02: మండలంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, డి.ఎస్.పి మోయిన్, గ్రామీణ సీఐ శేషగిరిరావు ఎస్సై జనార్ధన్ వీఆర్వోలు బుధవారం అక్రమ ఇసుక రవాణా క్వారీలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మోయిన్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కీలకమైనచోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. వన్ పిక్ భూముల్లో జరిగిన త్రవ్వకాలు పరిశీలించారు. అక్రమ ఇసుక రవాణా పై కఠిన చర్యలు ఉంటాయని డిఎస్పి తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వోలు పురుషోత్తం, కృష్ణవేణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలలో విశ్వాసం పెంచే విధంగా వైద్యులు, వైద్య సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేయాలి

## సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్క మరణం కూడా సంభవించకూడదు

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో సమీక్ష





**ఏలూరు(జూలై 02):** పేదప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలన్న ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్యులు, వైద్య సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో చైర్ పర్సన్ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ తో కలిసి సమీక్షించారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, ఆసుపత్రి వైద్యాధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం ద్వారా ఉత్తమ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆసుపత్రిలో కార్డియాలజీ విభాగం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని, అల్ట్రాసౌండ్ స్కానింగ్, 2డి ఎకో వంటి రేడియాలజీ విభాగంలో వైద్యుల నియామకం చేపట్టాలని అంతవరకూ ప్రజల సేవలకు అంతరాయం కలగకుండా తాత్కాలిక విధానంలో వైద్యుల సేవలు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రజలకు వైద్య సేవలందించే విషయంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన సేవలందేలా వైద్యులు, వైద్య సిబ్బంది పనిచేయాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అత్యవసర పరిస్థితిలో రోగులు వస్తుంటారని, వారికి వెంటనే చికిత్స అందేలా వైద్య సిబ్బంది పనిచేయాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని, వైద్య సేవల లోపం కారణంగా ఎటువంటి మరణం సంబవించకుండా డాక్టర్లు బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ ఒక్క పేదవాడు తనకు వైద్య సేవలు అందలేదని ఫిర్యాదు చేయకుండా వైద్యాధికారులు రోగులకు సేవలందించాలన్నారు. సదరం లో నమోదు చేసుకున్న వారికి వెంటనే ధ్రువీకరణ పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా మెడికల్ రేయింబర్సమెంట్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో, ఆవరణలో, టాయిలెట్ లలో పూర్తిస్థాయిలో పారిశుధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లా డుతూ ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు మరిన్ని సౌకర్యాలు అందించేందుకు ప్రజాప్రతినిధులుగా తాము పూర్తి సహకారం అందిస్తామని, వైద్య సేవలలో జిల్లా ఆసుపత్రిని జిల్లాలోనే ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సహాయ, సహకారాలు అందిస్తామని, అదే సమయంలో రోగులకు సక్రమంగా వైద్య సేవలందించడంలో వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రసూతి విభాగంలో మరిన్ని బెడ్స్ పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అత్యవసర సమయంలో రోగులను విజయవాడ వంటి ప్రదేశాలకు తరలించేందుకు ఆసుపత్రిలో అంబులెన్స్ లు అందుబాటులో లేవని, అంబులెన్సులు 24 గంటల పాటు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులలో అల్ట్రాసౌండ్ స్కానింగ్, గుండె జబ్బులకు 2డి ఎకో స్కానింగ్ చేసేందుకు డాక్టర్లు అందుబాటులో లేరని, రేడియాలజిస్ట్ పోస్టు భర్తీ చేయాలనీ కోరారు. సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శశిధర్, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. మాలిని, రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు శాఖ చైర్మన్ డా. ఎం.బి.ఎస్. వి., ప్రసాద్, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆసుపత్రిలోని వివిధ విభాగాల వైద్యాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఈనెల 5న జాతీయ లోక్ అదాలత్

**ఏలూరు**

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిలాల్లోని అన్ని కోర్ట్ లలో ఈనెల 5న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జ్ ఎస్. శ్రీదేవి చెప్పారు. స్థానిక కోర్ట్ ఆవరణలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశపు హాలులో బుధవారం ఈనెల 5న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ఏర్పాట్లను పాత్రికేయుల సమావేశంలో జిల్ జడ్జ్ తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ శ్రీదేవి మాట్లాడుతూ, రాజీ అయ్యే కేసులను లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన పరిష్కారం చేసుకోవచ్చన్నారు. గత మార్చ్, 8న ఈ సంవత్సరంలో మొదటి జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, 5 వేల కు పైగా సివిల్, క్రిమినల్ కేసులు సదరు జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కారమయ్యాయన్నారు. ఈనెల 5న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిలాల్లోని అన్ని కోర్ట్ లలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు 4633 రాజీకాదగిన కేసులు గుర్తించామని, వీటిలో 1891 క్రిమినల్, 2501 సివిల్, 241 ఇతర కేసులు ఉన్నాయన్నారు. రాజీకాదగిన కేసులను గుర్తించి లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని కక్షిదారులకు న్యాయవాదుల ద్వారా అవగాహన కలిగించాలని జిల్లాలోని బార్ అసోసియేషన్ అధ్యక్షులను కోరడం జరిగిందన్నారు. కోర్ట్ కేసులలో ఒకరి గెలిస్తే, ఒకరు ఓడినట్లని, కానీ లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం అయ్యే కేసులలో కక్షిదారులు ఇద్దరూ గెలిచినట్లేనని, కేసు పరిష్కారం ఐన తరువాత ఇరు పార్టీల వారు సంతోషంతో ఇంటికి వెళ్తారన్నారు. జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులందరూ వినియోగించుకుని తమ కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహణకు జిల్లాలో 34 బెంచ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత సంవత్సరంలో రెండవ సారి జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రస్తుత సంవత్సరంలో గత మార్చ్, 8వ తేదీన మొదటి జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించి, 5 వేల కు పైగా కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకుని డబ్బు, సమయం ను ఆదా చేసుకోవాలని కక్షిదారులకు రత్నప్రసాద్ సూచించారు. దూర ప్రాంతాల నుండి రాలేని కక్షిదారులు ఆన్లైన్ ద్వారా కూడా తమ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు.




ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోనే సీతారాం , ప్రభృతులు పాల్గొన్నారు.

### ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి..

# రైతులకు అండగా నిలుస్తాం: పవన్ కళ్యాణ్

అమరావతి: రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు) నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు.ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు.రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్రస్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని పవన్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యార్థిగా మారిన మంత్రి నారా లోకేశ్!

(మొదటి పేజీ తరువాయి)
సొంత ఖర్చులతో పాఠశాలకు రంగులు వేయించి, అదనపు స్టడీ మెటీరియల్ అందించి, ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రులకు ప్రభుత్వ బడిపై నమ్మకం కలిగించారు. ఆమె నిరంతర కృషితో విద్యార్థుల సంఖ్య 53కి చేరింది. కేవలం సంఖ్య పెంచడమే కాదు, నాణ్యమైన విద్యను అందించి 23 మంది విద్యార్థులను గురుకుల పాఠశాలల్లో, ఒక విద్యార్థిని ప్రతిష్టాత్మక నవోదయ విద్యాలయంలో చేర్పించి తన ప్రత్యేకతను చాటుకున్నారు.

**టీచర్‌కు విద్యార్థిగా మారిన లోకేశ్**

కల్యాణి కుమారి కృషి గురించి తెలుసుకున్న మంత్రి లోకేశ్, ఆమెను కుటుంబంతో సహా ఉండవల్లిలోని తన నివాసానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. 'షైనింగ్ టీచర్' పురస్కారంతో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ ఒక విద్యార్థిలా మారి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై కల్యాణి కుమారి నుంచి ఎంతో ఓపికగా సలహాలు విన్నారు. ఆమె సూచనలను తప్పక అమలు చేస్తామని హామీ ఇచ్చారు. "ఒక సింగిల్ టీచర్‌గా ఉండి, పాఠశాల రూపురేఖలు మార్చి, పెద్ద సంఖ్యలో అడ్మిషన్లు తీసుకురావడం ఒక చరిత్ర. మీ నుంచి ఎంతో నేర్చుకోవచ్చు" అంటూ ఆమెను ప్రశంసించారు.

**ప్రభుత్వ బడుల బలోపేతానికి సూచనలు**

ఈ సందర్భంగా కల్యాణి కుమారి మాట్లాడుతూ, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో అదనంగా మరో ఉపాధ్యాయుడిని నియమిస్తే ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని సూచించారు. తరచూ తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించడం, విద్యార్థులను ప్రోత్సహించేందుకు 'స్టార్ ఆఫ్ ది వీక్' వంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా తాను విజయం సాధించానని వివరించారు. ఆమె సూచనలను శ్రద్ధగా విన్న లోకేశ్, రాష్ట్రంలో 9,600 పాఠశాలలకు తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని, ఈ విధానాన్ని మరింత విస్తరిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలపైనే తమ ప్రభుత్వం దృష్టి సారిస్తుందని, డీఎస్సీ అడ్డంకులు తొలగించి నియామకాలు చేపడతామని భరోసా ఇచ్చారు.కల్యాణి కుమారి వంటి ఎందరో అంకితభావం కలిగిన ఉపాధ్యాయులే ప్రభుత్వ విద్యా వ్యవస్థకు వెన్నెముక అని, వారిని కలిసి, వారి సలహాలు స్వీకరించి విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఒక మంత్రి హోదాలో ఉన్న వ్యక్తి తనను ఇంటికి పిలిచి గౌరవించడం తన జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని కల్యాణి కుమారి ఆనందం వ్యక్తం చేశారు.

# బిల్లులు నిధులు విడుదల చేయండి




కాకినాడ జూలై 2 : జిల్లా పరిషత్ గ్రాంట్లతో చేసిన పనుల బిల్లులు తక్షణమే చెల్లించాలని డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం డివిజన్ కాంట్రాక్టర్స్ డిమాండ్ చేశారు.ఈమేరకు బుధవారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో వైస్ ఛైర్మన్ అనుబాబు,కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరములగా జిల్లా పరిషత్ నుండి వచ్చిన గ్రాంట్లుతో అన్ని పనులు పూర్తి చేసినా బిల్లులు విడుదల చేయడం లేదన్నారు. పెండింగ్ బిల్లులు సత్వరమే ఇప్పించవలసినదిగా కోరారు.పలువురు గుత్తేదారులు పాల్గొన్నారు.

### నర్సాపురంలోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు..

# జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం










భీమవరంజులై 2: మహిళా సంబంధిత నేరాలు, సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు వంటి మొదలగు అంశాలపై ఈ రోజు స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్.,గారు ముఖ్య అతిథిగా పాల్గొని, ఉజ్వల భవిష్యత్తు కోసం ఆచరించాల్సిన పలు అంశాలపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

**మహిళా భద్రత – రక్షణకు దిశానిర్దేశం**

ప్రతి మహిళా తనను తాను రక్షించుకోవడానికి అవసరమైన అవగాహన కలిగి ఉండాలని, అన్యాయం జరిగినప్పుడు భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వివరించారు:

– అత్యవసర సమయాల్లో కేవలం ఒక బటన్ నొక్కడం ద్వారా పోలీసులకు సమాచారం చేరేలా రూపొందించబడిన శక్తి యాప్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి విద్యార్థిని తమ ఫోన్లలో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు.



– 112 (అత్యవసర సహాయం), 100 (పోలీస్), 181 (మహిళా హెల్ప్‌లైన్) వంటి హెల్ప్‌లైన్ నంబర్ల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ నంబర్లను గుర్తుంచుకోవాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు తక్షణమే సంప్రదించాలని కోరారు.

– ఏదైనా సమస్య వచ్చినప్పుడు సమీపంలోని పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించడానికి వెనుకాడవద్దని, అక్కడ మహిళా పోలీసులు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు.

సైబర్ నేరాలు – ఆన్‌లైన్ ప్రపంచంలో అప్రమత్తత

డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు ఒక పెద్ద సవాలుగా మారాయని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియా, ఆన్‌లైన్ లావాదేవీలలో అధికంగా నిమగ్నమై ఉన్నందున, సైబర్ మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

– తెలియని వ్యక్తులకు, అపరిచిత వెబ్‌సైట్‌లలో వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాలు, వంటి సున్నితమైన సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు.

– ఆకర్షణీయమైన ఆఫర్‌లు లేదా బెదిరింపులతో వచ్చే ఈమెయిల్‌లు, సందేశాలు, లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాటిని క్లిక్ చేయవద్దని తెలిపారు. ఇవి మీ డివైజ్‌లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెట్టి వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించే అవకాశం ఉందని హెచ్చరించారు.

– సోషల్ మీడియాలో స్నేహితుల పేరుతో డబ్బులు అడగడం, నకిలీ ప్రొఫైల్‌లతో వేధించడం వంటి సంఘటనలు జరుగుతాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మీ ప్రైవసీ సెట్టింగ్‌లను తరచుగా తనిఖీ చేసుకోమని సలహా ఇచ్చారు.

– ఏదైనా సైబర్ నేరానికి గురైనట్లయితే, తక్షణమే 1930 నంబర్‌కు డయల్ చేసి సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని, లేదా %ఋఋ.ఎఎవతీఎతీఅఎవ.స్రశీజ.అఅ% వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

**మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు – భవిష్యత్తుకు ముప్పు**

మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ కేవలం ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, కుటుంబ సంబంధాలను, సామాజిక జీవితాన్ని కూడా నాశనం చేస్తాయని స్పష్టం చేశారు.

– డ్రగ్స్ వినియోగం వల్ల కాలేయం, కిడ్నీలు దెబ్బతినడం, మానసిక అనారోగ్యం, నిద్రలేమి, జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని వివరించారు.

– డ్రగ్స్ అలవాటు ఆర్థిక భారాన్ని పెంచుతుందని, నేరాలకు పాల్పడేలా ప్రోత్సహిస్తుందని, తద్వారా సమాజంలో గౌరవం కోల్పోతారని హెచ్చరించారు.

– ఎవరైనా డ్రగ్స్ వ్యసనానికి బానిసలైతే, దాని నుండి బయటపడటానికి కుటుంబం, స్నేహితులు మరియు నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన పునరావాస కేంద్రాల గురించి వివరించారు.



– కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల నిఘా ఉంచాలని, అనుమానాస్పద ప్రవర్తన కనిపిస్తే తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు, నర్సాపురం డీఎస్పీ డాక్టర్ జి.శ్రీవేద , నరసాపురం రూరల్ ఇన్స్పెక్టర్ జి. దుర్గాప్రసాద్ , ఇతర పోలీసు అధికారులు, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సుపరిపాలనపాలన. తొలి అడుగు...తొలి తిరుపతి నుండే :ఎంపీ సానా సతీష్



కాకినాడ జూలై 2 :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకం ప్రజలకు ఏమందించామనేది తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతుట రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టడం జరిగిందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పెద్దాపురం నియోజవర్గంలో తొలి తిరుపతిలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్పతో కలిసి రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగసభలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ సుపరిపాలనపాలన తొలి అడుగు కాకినాడ జిల్లాలో తొలి అడుగు తొలి తిరుపతి నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. పురాతనమైన దేవస్థానం తొలి తిరుపతి అభివృద్ధి చేసేందుకు పురవస్తు శాఖ వారితో చర్చించి దేవస్థానం అభివృద్ధికి ప్రణాళికతో మరొకసారి ఈ గ్రామానికి విచ్చేయడం జరుగుతుందని ఎంపీ సానా సతీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంటు అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, నాయకులు తోట నవీన్, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం పై అలసత్వం వద్దు



కాకినాడ జూలై 2 : ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్, లక్ష్మి రెడ్డి కాకినాడ జిల్లాఆహార కమిషన్ పర్యటన భాగంగా కాకినాడ రూరల్ కరప మండలం పర్యటన పర్యటన చేయడం జరిగింది... మొదటిగా కోరుపల్లి అంగన్వాడి సెంటర్ తనిఖీ చేయగా అందులో లోటుపాట్లు గుర్తించడం జరిగింది సూపర్వైజర్ నుంచి పర్యవేక్షణ లేకపోవడం గుర్తించడం జరిగింది అలాగే గుడ్లు ఉండడం జరిగింది వెంటనే టీచర్ కు సూపర్వైజర్ కు సోకాజ్ నోటీస్ ఇమ్మని ఆదేశాలు ఇవ్వటం జరిగింది అనంతరం కోరాడ వాకాడ గ్రామాల్లో అంగన్వాడి సెంటర్లు పర్యటన చేయడం జరిగింది మరియు కోరాడ జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం పథకం పై విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకోవడం జరిగింది పనికిలో భాగంగా గుడ్లు తనిఖీ చేయగా పాడైపోయిన గుడ్లు ఉండడం గుర్తించడం జరిగింది . అలాగే భోజనం విద్యార్థులతో కూడా కలిసి చేయడం చేసి ఆహారం ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం కాకుండా దడ్డు బియ్యం వాడటం ని గుర్తించడం జరిగింది. దీనిపై హెడ్మాస్టర్ కి అలాగే ఇంచార్జ్ కి ష ఇమ్మని ఆదేశాలు ఇవ్వటం జరిగింది అనంతరం దీనిపై సంబందిత హెడ్ మాస్టార్ కు శోకస్ నోటీస్ లు ఇవ్వమని అదేశలు ఇవ్వడం జరిగింది అనంతరం సివిల్సుపైల్స్ మండల్ లెవెల్ స్టాక్ పాయింట్స్ సందర్శించి రికార్డులు తనిఖీ చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమం లో సివిల్సుపైల్స్ విద్యాసాక అధికారులు ఎస్ సి బీసీ గిరిజన సంక్షేమ అధికారులు పాల్గొన్నారు

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# తిరుమలలో చిరుత సంచారం.. అన్నమయ్య భవన్ సమీపంలో మాటువేసి..



అమరావతి : శేషాచలం అటవీ ప్రాంతం నుంచి బయటకు వస్తున్న చిరుతలు జనాన్ని భయపెడుతున్నాయి. జనావాసాల్లోకి వచ్చి సందడి చేస్తుండడంతో భక్తుల్లో అలజడి రేపుతోంది. జులై 1 మంగళవారం రోజున సాయంత్రం 6 గంటల సమయంలో తిరుమలలో కనిపించిన చిరుత కలకలం రేపింది. అన్నమయ్య భవన్ సమీపంలో తిష్ట వేసిన చిరుత గెస్ట్ హౌస్ వెనుక వైపు ఉన్న కంచెను దాటుకొని గోడపై సేదతీరుతూ కంటపడింది. గెస్ట్ హౌస్ వేనుకవైపు ఉన్న చెత్తాచెదారం వద్ద సంచరించే పందులు, కుక్కల కోసం వేట కొనసాగించింది. ప్రహరీ గోడ పై కూర్చుని మాటువేసిన చిరుత అక్కడి వారి కంట పడింది.స్థానికుల సమాచారం మేరకు చిరుత సంచారం తెలుసుకున్న టిటిడి అటవీశాఖ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుంది. కానీ, అప్పటికే అక్కడున్న టిటిడి సిబ్బంది, భక్తులు పెద్ద పెద్ద శబ్దాలు చేసి చిరుతను అటవీ ప్రాంతం లోకి తరిమేసే ప్రయత్నం చేశారు. దీంతో చిరుత అటవీ ప్రాంతంలోకి వెళ్లిపోగా భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. అప్రమత్తమైన టిటిడి సిబ్బంది చిరుత సంచారించిన ప్రాంతంలో క్షుణ్ణంగా తనిఖీ చేసి చిరుత మూమెంట్ పై నిఘా పెట్టారు.మరోవైపు తిరుపతిలోనూ చిరుత హల్చల్ చేసింది. మంగళవారం రాత్రి జూ పార్క్ రోడ్డు లోని అరవింద్ ఐ ఆసుపత్రి వద్ద చిరుత స్థానికుల కంట పడింది. చిరుతను మొబైల్ లో క్యాప్చర్ చేసిన యువకులు అటవీ ప్రాంతంలోకి తరిమేసే ప్రయత్నం చేసారు. ఆటో, బైక్ లైటింగ్ సాయంతో శబ్దాలు చేస్తూ చిరుతను తరిమేందుకు ప్రయత్నం చేశారు. కాసేపు అక్కడే మాటు వేసిన చిరుత ఆ తరువాత అటవీ ప్రాంతంలోకి వెళ్ళిపోవడంతో అలిపిరి నుంచి జూ పార్క్ రోడ్డులో వెళ్లేవాళ్లు, కంటి ఆసుపత్రికి వచ్చిన వారు ఊపిరి పీల్చుకున్నారు.

# సర్కారు ఆఫీసుకు దిష్టి తగిలింది..పోవటానికి ఏం చేసారో తెలుసా..!



అమరావతి : ఇరుగు దిష్టి పొరుగు దిష్టి , ఊర్లోవాళ్ళ దృష్టి , నాదిష్ఠి తూ తూ.. ఇలాంటి పదాలు మనం వింటాము. సాధారణంగా చిన్నపిల్లలకు దిష్టి తీసేప్పుడు ఇలాంటి పదాలు వాడుతుంటారు. ఇక ఒంటికి లేదంటే మన భవనాలకు నరదృష్టి సోకకూడదని గుమ్మడికాయలు కట్టడం, రాక్షసుడి బొమ్మ , వినాయకుడి బొమ్మలు సైతం పెడుతుంటారు. ఎందుకంటే నరదృష్టి సోకితే రాళ్లు సైతం కరిగిపోతాయనే నానుడిని పదే పదే మన పెద్దలు కూడా చెబుతుంటారు. వినాయకుడికి విఘ్నాధిపత్యం ఇచ్చిన రోజు ఆయన బాగా తిని నడవలేక ఆయాస పడుతున్న సమయంలో చంద్రుడు చూడటం %-% గణపయ్య పొట్టపగిలి ఆయన కడుపులోని ఆహార పదార్ధాలు అన్ని బయటకు రావటంతో పార్వతీ దేవి చంద్రుడికి శాపం పెట్టిందని కూడా మనం వినాయక వ్రతకల్పంలో చూసాము. కానీ, పభుత్వ కార్యాలయాలకు సైతం ఈ దృష్టి తగులుతుందా..?ఈ ప్రశ్నకు ఇపుడు ఎస్ అనే అనాల్సివస్తుంది..? ఎందుకంటే.. ఏలూరు ఏజెన్సీ కుక్కునూరులోని ఫారెస్ట్ ఆఫీస్ ను ఆధునీకరించే పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గేటుకి దృష్టి తగలకుండా బ్యానర్స్ కట్టారు. అందులో ఒకవైపు రాక్షసుడు , మరోవైపు కళ్ళ దృష్టి వినాయకుడి బొమ్మలు కనిపిస్తున్నాయి.ఇలా ప్రభుత్వ కార్యాలయానికి ఇలాంటి దిష్టి తొలగించే బొమ్మలు అంటించటం పట్ల, స్థానికులతో పాటు, అటుగా వెళ్లే వారంతా దీనిపై చర్చించుకుంటున్నారు. ఎవరినమ్మకాలు వారికి ఉంటాయి. కానీ, గవర్నమెంట్ ఆఫీసులకు కూడా ఇలాంటివి కట్టడం మూఢనమ్మకాలను ప్రోత్సహించటమేనంటూ మరికొందరు ఆరోపిస్తున్నారు. అయితే ఎవరి నమ్మకం వారిది .. కొట్టిపడేయలేము అంటూ ఇంకొందరు వాధిస్తున్నారు.

# బంగ్లాదేశ్-అదానీ విద్యుత్ కొనుగోలు ఒప్పందం.. బకాయిలు క్లియర్!

అమరావతి :బంగ్లాదేశ్ అదానీ పవర్‌కు 437 మిలియన్ డాలర్లు చెల్లించి తన బకాయిలను క్లియర్ చేసింది. దీనితో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగనుంది. గత కొద్ది నెలలుగా క్రమం తప్పకుండా చెల్లింపులు జరుగుతున్నప్పటికీ, ఆర్థికపరమైన సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. తాజాగా బకాయిలన్నీ చెల్లించడంతో ఆందోళన తొలగిపోయింది.బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డు (బీపీడీబీ) అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గతంలో ఉన్న ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా బకాయిలు పేరుకుపోయాయి. అయితే ఇప్పుడు పరిస్థితి చక్కబడింది. ప్రతీ నెలా 90-100 మిలియన్ డాలర్ల చొప్పున చెల్లించాల్సి ఉండగా, జూన్ నెలలో 437 మిలియన్ డాలర్లను చెల్లించామని అధికారులు తెలిపారు.అంతేకాకుండా లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌సీ) కూడా ఏర్పాటు చేశామని, దీని ద్వారా చెల్లింపులకు సంబంధించిన సమస్యలన్నీ పరిష్కారమయ్యాయని బీపీడీబీ పేర్కొంది. ఇది బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థకు ఊరటనిచ్చే అంశం.వాస్తవానికి బంగ్లాదేశ్, అదానీ పవర్ మధ్య 2017లో ఒక ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం అదానీ పవర్ బంగ్లాదేశ్‌కు 25 ఏళ్ల పాటు విద్యుత్ సరఫరా చేయాల్సి ఉంది. అయితే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా 2022లో ఆర్థిక సంక్షోభం ఏర్పడటంతో బంగ్లాదేశ్ సకాలంలో చెల్లింపులు చేయలేకపోయింది. దీంతో బకాయిలు పేరుకుపోయాయి. 2024లో విద్యార్థులు ఆందోళనలు కూడా చేపట్టారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) నుంచి 4.7 బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయం కూడా బంగ్లాదేశ్ పొందింది. అదానీ పవర్ అనేది అదానీ గ్రూప్‌కు అనుబంధ సంస్థ. ఈ చెల్లింపుల వల్ల అదానీ పవర్‌కు నిధుల సమస్యలు తొలగిపోయాయి. అంతేకాకుండా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సక్రమంగా కొనసాగడానికి అవకాశం ఏర్పడింది.ఈ ఒప్పందం ప్రకారం అదానీ పవర్ బంగ్లాదేశ్ కు 1,600 మెగావాట్ల విద్యుత్‌ను సరఫరా చేస్తుంది. ఇది దేశంలోని చాలా ప్రాంతాలకు వెలుగులు అందించడంలో సహాయపడుతుంది. బొగ్గు, చమురు కొరత ఉన్న ఈ సమయంలో అదానీ పవర్ నుంచి అందుతున్న విద్యుత్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో బంగ్లాదేశ్ ప్రభుత్వం అదానీ పవర్ కు బకాయిలు చెల్లించడం ఒక ముఖ్యమైన పరిణామం. ఇది ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది.

# మినీ యుద్ధ ట్యాంకర్ ను తయారు చేసి.. దేశ రక్షణకు నేను సైతం అంటున్న కాకినాడ కుర్రోడు



అమరావతి : కాకినాడ జిల్లాకు చెందిన యువకుడు గతంలో ఏకే 47, ఆర్ ఎఫ్ ఎల్ రైఫిల్, మినీ యుద్ధ ట్యాంకర్ వంటివి అనేకం తయారు అనేక చోట్ల ప్రదర్శనలు చేశాడు. అయితే ఇప్పుడు లేటెస్ట్ గా మినీ యుద్ధ ట్యాంకర్ తయారుచేసి అందరిని అబ్బురపరాస్తున్నాడు. తను చేసిన యుద్ధ ట్యాంకర్ ఏ విధంగా పనిచేస్తుందో నలుగురికి వివరిస్తు పలువురు ప్రశంసలు అందుకుంటున్నాడు కాకినాడ జిల్లా యు. కొత్తపల్లి మండలం వెంకటరాయపురం గ్రామానికి చెందిన పంపన నాగేంద్ర అనే యువకుడు. దేశ రక్షణలో తాను కూడా అడుగు వేసి ఇండియన్ ఆర్మీలో పనిచేయాలన్నది నాగేంద్ర చిరకాల కోరిక.. ఇంటర్ మీడియట్ చదివి గతంలో రెండు సార్లు ఆర్మీలో చేరేందుకు అర్హత పరీక్ష రాసి నాగేంద్ర విఫలమైయాడు.ఆర్మీలో పనిచేయాలని మక్కువతో ఆర్మీ కోసం ఏదైనా చేయాలని తపన పడుతు డమ్మీ వెపన్స్ తయారు చేసి అనేక మందికి దేశభక్తిని పెంపొందించే ప్రయత్నం చేస్తుంటాడు. ఆర్మీ, ప్రభుత్వం ప్రోత్సహిస్తే దేశ భద్రతకు సంభందించిన మరిన్ని రక్షణ పరికరాలు తయారు చేసేందుకు సిద్ధమని పేర్కొంటున్నాడు.. ఎంతో మందికి ఆర్థిక సహాయం అందించి పలువురిని ప్రోత్సహిస్తున్న మా ఎమ్మెల్యే ఉపముఖ్యమంత్రి అయిన పవన్ కళ్యాణ్ తనకు తోడ్పాటు అందించాలని నాగేంద్ర వేడుకుంటున్నాడు..నాగేంద్ర కు దేశభక్తి ఎక్కువ.. చదివింది పదవ తరగతి తరువాత టెక్నాలజీ పై ఇష్టంతో ఐ.టి.ఐ పూర్తి చేశాడు.. అనంతరం ఇంటర్ పూర్తి చేశాడు పేద కుటుంబానికి చెందిన నాగేంద్ర జెసిబి డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.. కాళీగా ఉన్న సమయంలో తండ్రికి సహాయకుడుగా వడ్రంగి పనులకు వెళ్తున్నాడు.. ఆర్మీలో చేరడం అంటే ఇష్టంతో రెండు సార్లు అర్హత పరీక్ష రాసి విఫలమయ్యాడు.. అంతటి తో నిరుత్సాహం చెందకుండా అందుబాటులో ఉన్న చిన్న చిన్న చెక్క, ఇనుప వస్తువులతో చిన్న చిన్న వస్తువులను తయారు చేయడం మొదలెట్టాడు.. పైగా తనకు మక్కువతో దేశ భద్రతకు సంభాదించిమ రక్షణ పరికరాలను తయారుచేయడం మొదలెట్టాడు.

# ఏపీ సర్కారు షాకింగ్ డిసిషన్.. ఆ యాత్రకు బ్రేక్ !



అమరావతి : అల్లూరి సీతారామరాజు జిల్లాలోని దేవీపట్నం మండలం నుంచి పాపికొండల వరకూ నదీ విహారయాత్రకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరిలో నీటిమట్టం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో జలవనరుల శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల భద్రత దృష్టిలో పెట్టుకొని బోటు ప్రయాణాలపై తాత్కాలిక నిషేధం విధించినట్టు అధికారులు వెల్లడించారు.

గతంలో..

గోదావరిలో పాపికొండల ప్రాంతంలో గతంలో కూడా పలు బోటు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. 2019 సెప్టెంబర్ లో దేవీపట్నం మండలం వద్ద రాయలవరం ఘాట్ దగ్గర "రాయల్ వాషి" అనే బోటు బోల్తా పడిన ఘటనలో 60 మందికిపైగా ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. బోటులో అధిక ప్రయాణికులు ఉండటం, సరైన భద్రతా చర్యలు లేకపోవడం, నీటి ప్రవాహ తీవ్రతను అంచనా వేయకపోవడం వంటి వల్ల ప్రజాలు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తర్వాత బోటు యాత్రలో భద్రతపై ప్రభుత్వం మరింత ఆంక్షలు విధించింది.

ప్రజలకు సూచనలు..:

కాగా దేవీపట్నం మండలం దండంగి - డి. రావిలంక గ్రామాల మధ్య ఆర్అండ్‌బీ రహదారిపై గోదావరి నీరు ప్రవహిస్తోంది. దాంతో గండి పోచమ్మ ఆలయం వైపు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అంతే కాకుండా చాలా ప్రాంతాల్లో లోతట్టు గ్రామాలు నీట మునిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. గ్రామస్తులకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం గోదావరిలో నీటిమట్టం ప్రమాదకరంగా ఉన్నందున ప్రజలు బోటు ప్రయాణాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అవసరమైతే తాత్కాలిక పునరావాస కేంద్రాల ఏర్పాటుపై కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# కొండా సురేఖ మంత్రి పదవికి ఎసరు పెట్టిన కొండా మురళి!



హైదరాబాద్: కొండా మురళి ఓరుగల్లు రాజకీయాలలో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారిన పేరు. ఒకపక్క సొంత పార్టీ నేతల నుంచి తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్న కొండా మురళి సొంత పార్టీ నేతల పైనే కాదు, ప్రతిపక్ష పార్టీల నేతలను కూడా వదిలిపెట్టకుండా సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. అనవసరమైన వ్యాఖ్యలు చేసి అడ్డంగా ఇరుక్కుంటున్నారు.ఇక ఇప్పటికే వరంగల్ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల పైన తమదైన విమర్శలు చేసిన కొండ మురళి దంపతులు, తమ మాటల దాడిలో ఏమాత్రం వెనక్కు తగ్గడం లేదు. తాజాగా మరోమారు కొండా మురళి వరంగల్లో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎర్రబెల్లి అన్న ఇంట పేరుతో పుట్టిన వారంతా ఎర్ర బల్లులే అంటూ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. ఆయన ఎర్రబెల్లి దయాకర్ రావు ఫ్యామిలీని టార్గెట్ చేశారు. అంతేకాదు ఇదే సమయంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ను, బిజెపి నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావును, బి ఆర్ ఎస్ నాయకుడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును టార్గెట్ చేసే విమర్శలు గుప్పించారు.2023 ఎన్నికలలో వరంగల్ తూర్పు నుంచి సురేఖను గెలిపించిన విషయంపై తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తానని ఎర్రబెల్లి ప్రదీప్ రావు భయపెడుతున్నాడని, తాను భయపడేది లేదని కొండా మురళి స్పష్టం చేశారు.తాజాగా కొండా మురళి చేసిన వ్యాఖ్యల పైన ఎర్రబెల్లి ప్రదీప్ రావు మండిపడ్డారు. కొండా మురళి ఎన్నికల ఖర్చులపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు సమర్పిస్తామని ఎన్నికల అధికారులు విచారణ చేపట్టి సురేఖ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరతామన్నారు .వరంగల్ తూర్పు నుంచి గెలిచి రాష్ట్ర మంత్రివర్గంలో కొండా సురేఖ చోటు దక్కించుకున్నదని దీనికి కొండా సురేఖ నైతిక బాధ్యత వహించి పదవికి రాజీనామా చేయాలని ఎర్రబెల్లి ప్రదీప్ రావు డిమాండ్ చేశారు. కొండా మురళి స్వయంగా తాను 70 కోట్లు ఖర్చు చేశానని చెప్పారని అందుకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని ఎర్రబెల్లి ప్రదీప్ రావు పేర్కొన్నారు. మొత్తంగా కొండ మురళి చేస్తున్న వ్యాఖ్యల రచ్చ చిలికి చిలికి గాలి వానగా మారి కొండా సురేఖ మంత్రి పదవికి ఎసరు పెట్టేలా కనిపిస్తుంది.

# Supreme Court Staff Recruitment and Promotions: Apex Court Implements SC-ST Reservation Policy

The Supreme Court of India has taken a significant step towards promoting social justice by implementing a reservation policy for Scheduled Castes (SC) and Scheduled Tribes (ST) in non-judicial staff recruitment and promotions. This marks the first instance of such a policy being adopted by the apex court, aligning it with other public institutions and several High Courts.On June 24, 2025, a circular was issued to all Supreme Court staff detailing the new reservation policy, which became effective from June 23, 2025. The policy reserves 15% of posts for SC candidates and 7.5% for ST candidates. It applies exclusively to administrative and support staff roles, excluding judges. Affected positions include Registrar, Senior Personal Assistant, Assistant Librarian, Junior Court Assistant, Junior Court Attendant, Chamber Attendant, among others.The model reservation roster and register have been uploaded to the court's internal digital portal, Supnet. This ensures transparency and accessibility for all court staff. Employees are encouraged to review the roster and report any discrepancies to the Registrar for immediate correction.Chief Justice of India DY Chandrachud's successor, CJI Justice Gavai, known for his dedication to inclusivity, played a crucial role in finalising this historic measure. CJI Gavai stated, "If SC-ST reservations are already in place in other government institutions and many High Courts, why should the Supreme Court be an exception? Our judgments have long supported affirmative action; it's time we reflect that principle in our administration."The reservation policy covers various administrative and technical roles such as Senior Personal Assistant, Assistant Librarian, Junior Court Assistant cum Junior Programmer, Junior Court Attendant, Chamber Attendant. The model roster provides clear guidelines for implementing the reservation quota in direct recruitment processes for these positions.

# One Of Richest Wives in World: Dress Costs Rs 13 crore?



It is an established fact that Jeff Bezos is one of the richest man on earth and he is the founding member of Amazon. He got married to the love of his life, and the couple reportedly spent a fortune on her wedding dress.Lauren Sánchez’s wedding dress has captured global attention for its elegance, craftsmanship, and deep personal meaning. Designed by Dolce & Gabbana’s exclusive Alta Moda atelier, the gown took over 900 hours to make. It featured 180 hand-sewn buttons and was crafted with great attention to detail, symbolizing both timeless beauty and personal transformation.Initially, Lauren wanted a simple strapless dress. However, after her trip to space with Blue Origin in April, her perspective changed. She decided to embrace a more dramatic, classic look that reflected her evolution.Drawing inspiration from Hollywood icon Sophia Loren’s gown in the 1958 film Houseboat, she opted for a high-neck, long-sleeve mermaid-style silhouette that radiated grace and confidence.Overall, the dress stood as a blend of tradition, luxury, and a modern fairytale, showcasing not just style but also Lauren’s sense of identity and her remarkable journey leading up to this special day.Reportedly this dress was executed by Dolce and Gabbana, and they reportedly charged in the range of $1.5 million for the same. This has to go down as one of the costliest wedding designer dresses in the history of fashion worldwide.

# Who Is Abubacker Siddique, TN's Most Wanted Terrorist & Man Behind Failed 2011 Assassination Plot On Advani?



In a significant breakthrough, Tamil Nadu Police's Anti-Terrorism Squad (ATS) captured Abubacker Siddique, the state's most wanted terrorist and involved in a failed assassination plot of former India's Deputy Prime Minister LK Advani, in Andhra Pradesh. He has been on the run for the last 30 years.Alongside Siddique, Mohammed Ali, another fugitive linked to multiple terror cases, was also apprehended. The duo was located in Annamayya district following precise intelligence inputs.Significant Arrests in Counter-Terrorism Efforts
The ATS operation is hailed as a major success in counter-terrorism efforts.
Siddique's capture is particularly noteworthy due to his role in numerous deadly attacks. Biggest among them was his failed assassination attempt on senior BJP leader LK Advani during his Rath Yatra in Madurai in 2011.Also, he was involved in the 1995 bombing at the Hindu Munnani office in Chennai and a parcel bomb incident in Nagore that resulted in Thangam's death.Additionally, Siddique coordinated bomb-planting operations across Chennai, Trichy, Coimbatore, and parts of Kerala in 1999. One target was the Chennai Police Commissioner's Office in Egmore, the report said.
Long-Standing Fugitive Captured
Mohammed Ali, from Melapalayam in Tirunelveli, had evaded capture for 26 years. He is implicated in the 1999 multi-location bombing case alongside Siddique.
Both men are associated with attempts to incite communal unrest and conduct targeted attacks against political and religious leaders.
Siddique also faced charges for Dr. Arvind Reddy's murder in Vellore in 2012 and involvement in the 2013 bomb blast near Bengaluru's BJP office. Authorities view these arrests as crucial steps toward dismantling dormant sleeper cells and reaffirming their commitment to preventing extremist violence.Siddique and Ali will be presented before a judicial magistrate for remand into custody. Their interrogation is anticipated to provide valuable insights into terror modules operating within southern India.The arrests provide a morale boost for law enforcement agencies and may advance several stalled investigations. Senior officials praised the operation as evidence of the ATS's persistent intelligence-gathering and cross-state coordination efforts.

# Dalai Lama Says Gaden Phodrang Trust Will Decide His Successor



The Dalai Lama has confirmed that the institution will persist beyond his lifetime, with free Tibetans deciding his successor. This announcement comes just before his 90th birthday. The Dalai Lama stated, "I am affirming that the institution of the Dalai Lama will continue." He emphasized that only the Gaden Phodrang Trust has the authority to recognize future reincarnations.China invaded and occupied Tibet between 1949 and 1950. The Dalai Lama has lived in exile in India since 1959 after a failed Tibetan uprising against Chinese rule. The issue of succession is politically sensitive, as China views him as a separatist and insists any successor chosen in exile won't be recognized.In recent years, the Dalai Lama has hinted that his successor might not come from Tibet but rather from the exiled Tibetan community, likely in India. In a book published this year, he mentioned that his successor would be born in the "free world," implying outside of Chinese-occupied Tibet.The Tibetan community is celebrating multi-day events in Dharamshala, Himachal Pradesh, where the Dalai Lama has resided for decades. Senior Indian politicians like Union Minister Kiren Rijiju and Arunachal Pradesh Chief Minister Pema Khandu have attended these celebrations.Framework for Continuation
Earlier this week, the Dalai Lama mentioned plans for a framework to ensure the institution's continuation after his passing. He expressed his commitment to dedicating his remaining life to benefiting others extensively. This framework aims to discuss how the institution of the Dalai Lamas will carry on.The current Dalai Lama is the 14th in line and serves as the spiritual leader of Tibetan Buddhists. Each Dalai Lama is believed to be a reincarnation of their predecessor. The purpose of reincarnation is to continue the work of previous leaders, maintaining their mission as spiritual guides and symbols of Tibetan aspirations.
India-China Relations
As India-China relations soured following Chinese aggression in 2020, India's government renewed its engagement with the Tibetan movement. The Narendra Modi administration's involvement highlights India's support for Tibetans amid ongoing tensions with China.The Dalai Lama's statement about succession comes at a time when China is closely monitoring developments. Any announcement regarding succession could provoke strong reactions from Beijing, given its long-standing stance on not recognizing successors appointed in exile.The announcement aligns with requests from Tibetans who seek clarity on succession matters around his milestone birthday. The Dalai Lama had previously indicated he would address these concerns as he approached 90 years old.

# "US Senate Slashes NRI Remittance Tax to 1%"



In a significant development for NRIs in the United States, the remittance tax on goods sent by their relatives from India has been capped at 1%. Initially set at 5% in the One Big Beautiful Bill, this reduction is part of the draft bill. Additionally, payments made using US-issued debit and credit cards are exempt from this tax. The tax will only apply when cash, money orders, or cashier cheques are used.The draft Bill from the US Senate also includes exemptions for transfers made through bank accounts and other financial institutions. According to the Senate proposal, the remittance tax will be enforced only on qualifying transfers conducted after December 31, 2025. This decision comes after a proposed 5% remittance tax on funds sent by Indians in America to their relatives in India was introduced in May this year.The imposition of a remittance tax has caused concern among millions of Indians residing in the US. It is estimated that they would face a tax burden of USD 1.6 billion annually due to this levy. The Bill specifies that the tax applies to all citizens, including H1B visa holders and Green Card holders, while American citizens are exempted.The Big Beautiful Bill had already passed through both the House of Republicans and the Senate. By the time it reached the House of Republicans, the tax rate was reduced to 3.5%, and upon reaching the Senate, it was further lowered to 1%. On May 22, the Bill was pushed through the House of Representatives with a narrow majority vote of 214-215.In the Senate, it passed with a slim margin of 51-49 votes. Notably, two Republicans voted against it despite their party being in power. Several Republicans have expressed opposition to various aspects of the Bill, including medical aid policy changes, reductions in food coupons, and a USD 3.8 trillion tax concession.This legislative move has sparked debates within political circles and among affected communities about its implications and fairness. The adjustments made during its passage reflect ongoing negotiations and compromises within Congress.As these changes unfold, stakeholders continue to assess their potential impact on financial transactions between India and America. The reduction in remittance tax is seen as a relief for many NRIs who rely on sending goods back home.

# NRIs in the US: Voices Against Discrimination and Exclusion

Non-resident Indians in the United States are voicing concerns over perceived discrimination and mistreatment. Many feel disheartened by their experiences in a country they once admired. Reports of forced deportations and arrests have added to their grievances, highlighting the challenges faced by this community.An Indian employee shared his experience on Reddit, revealing workplace discrimination due to his accent. The 32-year-old recounted an incident where a colleague asked him to stop speaking in meetings because his accent was difficult to understand. This left him feeling insulted and dismissed, despite having worked with the same client for nearly a year without prior complaints.The Reddit post sparked discussions about accents and workplace etiquette. Many users shared similar experiences, emphasizing the need for better understanding and inclusivity in professional environments. The incident highlights the broader issue of cultural differences impacting workplace dynamics.In another instance, Runjhun Misra, known online as 'The Wicked Vegetarian,' expressed her frustration over being excluded at a work event due to her dietary preferences. Based in San Francisco, she was excited when her office announced lunch would be provided, only to find no vegetarian options available.Runjhun shared her experience on Instagram, describing how she encountered a variety of sandwiches catering to different dietary needs except vegetarian. She questioned why vegetarians are often overlooked and cited difficulties in finding plant-based foods in the US. Her video resonated with many who face similar challenges.She was told she could make a vegetarian sandwich by removing meat layers from the bread slices, which further irritated her. This incident underscores the lack of consideration for diverse dietary needs in some workplaces.These incidents reflect broader struggles faced by NRIs in the US. What was once seen as an appealing destination now presents numerous challenges for many Indians living abroad. The experiences shared by these individuals highlight ongoing issues of discrimination and exclusion that need addressing.The stories of these individuals have sparked conversations about inclusivity and respect for diversity in workplaces and beyond. As more people share their experiences, it becomes clear that there is a need for greater awareness and sensitivity towards different cultures and lifestyles.

# Indian Origin Mayor Eats With Hands: US Explodes!

It is an established predicament that it is very common in Indian culture for people to eat food with their hands. This tradition is followed in several Asian countries and is unexcepted practice here as opposite to the western culture where cutlery is mandatory to eat food. However, in the case of New York, incoming Mayor Zohran Mamdani, this is turning out to be a topic of discussion. Incidentally, this Republican candidate who is likely to take charge as the mayor of New York City very soon after having emerged in the primary race is now in the heated debate.Reportedly a video of Indian origin, upcoming mayor of New York City, eating rice with his hands has gone viral on social media and there have been several negative comments on the same. Several politicians and Western activists have been pointing out that the possible upcoming mayor of New York City eating food with his hands is unsanitary and



sends the wrong signal to the Republic.A few extremists are pointing out that it is not a part of the western culture to eat food with hands, and they are pointing out that this Indian origin Mayor could cause severe troubles if he holds a position of power.Zohran Might not have expected this huge backlash over the fact that he was eating food with his hands, which is a part and parcel of the Indian tradition. But nevertheless, social media is an unforgiving place, and they have several comments about him, eating food with his hands as westerners are calling it unhygienic and unsanitary.

# New Party In USA? What's Elon Musk's Plan?



Roughly a year ago, it can be noted that billionaire Elon Musk was an integral part of the Donald Trump presidential campaign in the United States of America. But cut to today, the two of them are in absolute pathetic terms as there is a complete fallout between these two powerful individuals.It has reached a point where Elon has pointed out that he is contemplating the idea of launching his own political party in the United States of America.Elon has announced that there is the need to create a new political discourse in the United States, apart from the existing Republican and Democratic parties.While Trump is preparing to impose the new "Big Beautiful Bill", here's what Musk had to say about the same."If this insane spending bill passes, the America Party will be formed the next day. Our country needs an alternative to the Democrat-Republican uniparty so that the people actually have a VOICE."Elon Musk's post reflects frustration with a $5 trillion debt ceiling increase in the Senate's "Big, Beautiful Bill," a figure 25% higher than the House's $4 trillion proposal, driven by provisions like a permanent standard deduction expansion and a $2,200 child tax credit, as reported by NPR on June 28, 2025, amid debates over fiscal responsibility post-Trump's election.It is evident that Elon is completely opposing this new bill proposed by Trump, which is likely to be passed in the Senate at all costs. This has triggered him to announce his potential plan to launch a new political party in America.

# P*rn Consumption: What's India's Rank!

Thanks to the internet revolution, there is a huge spike in the consumption of p*rn demographic across the globe. Even India is a part of this revolution as this Indian market has extreme population metric that would largely contribute to the consumption meters.In this context, India ranks among the top countries in the world when it comes to porn consumption. While the United States and the United Kingdom lead with the highest number of users and longest viewing times, India stands in third place.One of the main reasons is India's large population, which naturally results in higher internet traffic even on adult web-



sites. Despite strong cultural and moral restrictions, and government efforts to block or limit access, many people continue to watch porn regularly.This trend raises several concerns. It reflects changing social behaviors and a growing dependence on virtual content, especially among younger audiences.It also appears to be linked with rising cases of illegal relationships, marital conflicts, and divorces. Many couples face trust issues, arguments, or misunderstandings that stem from unrealistic expectations developed by watching such content.While watching adult content is a personal choice, the increasing dependence on it and its impact on real-life relationships is troubling. This situation calls for open discussions, better education about relationships, and emotional health.










# రెండో టెస్ట్ కోసం భారత ప్లేయింగ్-11లో మార్పులు.. వీరికి ఛాన్స్!



భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో రెండో టెస్ట్ మ్యాచ్ బుధవారం నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో జరగనుంది. లీడ్స్‌లో ఓటమి తర్వాత భారత జట్టులో మార్పుల గురించి చాలా చర్చ జరుగుతోంది. సహాయక కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ కూడా దీని గురించి మాట్లాడారు. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత ప్లేయింగ్-11లో రెండు మార్పులు కనిపించవచ్చు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కింద జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వవచ్చు. అలాగే శార్దూల్ ఠాకూర్‌ను కూడా పక్కన పెట్టే అవకాశం ఉంది. వారి స్థానంలో నితీష్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్‌లలో ఇద్దరికి అవకాశం లభించవచ్చు. ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగే వ్యూహం సరైనదని ర్యాన్ టెన్ డోస్చేట్ అభిప్రాయపడ్డారు. మరోవైపు, ఇంగ్లాండ్ తమ ప్లేయింగ్-11ను సోమవారం ప్రకటించింది. కోచ్ బ్రెండన్ మెక్‌కలమ్, టీమ్ మేనేజ్‌మెంట్ విజేత కాంబినేషన్‌తో ఎలాంటి మార్పులు చేయలేదు. లీడ్స్‌లో ఆడిన టీమే ఎడ్జ్‌బాస్టన్‌లో కూడా ఆడనుంది.

బుమ్రా తప్ప మిగతా బౌలర్లు రాణించలేకపోయారు..

నిజానికి, లీడ్స్‌లో ఇంగ్లాండ్ చేతిలో 5 వికెట్ల తేడాతో ఓటమి తర్వాత, బుమ్రాను కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడించాలనే చర్చ జరిగింది. కాబట్టి ఈ టెస్టులో బుమ్రాకు విశ్రాంతి ఇచ్చి, తదుపరి మ్యాచ్‌లో అవకాశం ఇవ్వవచ్చు. లీడ్స్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీసిన తర్వాత, రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఓటమి తర్వాత కోచ్ గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ.. బుమ్రా మూడు టెస్టులు ఆడే వ్యూహంలో ఎలాంటి మార్పు ఉండదని అన్నారు. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత జట్టు ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగుతుందా, ముగ్గురు ప్రధాన పేస్ బౌలర్లకు అవకాశం ఇస్తుందా లేదా రెండు కలయికలను ఎంచుకుంటుందా అనేది చూడాలి. మహ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణ కూడా గత టెస్టులో పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. ప్రసిద్ధ్ చాలా పరుగులు సమర్పించుకోగా, సిరాజ్ రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ల కోసం కష్టపడ్డాడు. కాబట్టి, టీమ్ మేనేజ్‌మెంట్ వారిలో ఒకరి స్థానంలో ఆకాష్ దీప్‌కు అవకాశం ఇవ్వాలని కూడా ఆలోచించవచ్చు. ఆకాష్ స్వింగ్, సీమ్ చేయడంలో నిపుణుడు కావడంతో ఎడ్జ్‌బాస్టన్‌లో ఉపయోగపడవచ్చు. అయితే, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణలకు అనుభవం ఉంది. బుమ్రా లేకపోవడంతో పూర్తిగా కొత్త బౌలింగ్ లైనప్‌తో బరిలోకి దిగే రిస్క్‌ను టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకోకపోవచ్చు.

భారత్ ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి.. !

టీమ్ మేనేజ్‌మెంట్ ఇద్దరు స్పిన్నర్లను ఆడించాలని నిర్ణయిస్తే.. బుమ్రా స్థానంలో కుల్దీప్ ఆడటం ఖాయం. అప్పుడు జడేజా, కుల్దీప్ స్పిన్నర్లుగా ఉంటారు. ఇక ఫాస్ట్ బౌలింగ్ బాధ్యత సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణలపై ఉంటుంది. శార్దూల్ ఠాకూర్ స్థానంలో నితీష్ కుమార్ రెడ్డికి అవకాశం లభించవచ్చు, అతను మూడవ పేస్ బౌలర్‌గా వ్యవహరించవచ్చు. అయితే, టీమ్ మేనేజ్‌మెంట్ ఇద్దరు స్పిన్నర్లను ఉంచడానికి అంగీకరించకపోతే, బుమ్రా స్థానంలో అర్ష్‌దీప్ లేదా ఆకాష్ దీప్‌లలో ఒకరికి అవకాశం లభించవచ్చు, వారు సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణలకు మద్దతుగా కనిపిస్తారు. అయితే, మొదటి టెస్టులో కుల్దీప్ లేకపోవడం లోటు అని సహాయ కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ స్వయంగా అంగీకరించారు. కాబట్టి భారత్ రెండు స్పిన్నర్లతో బరిలోకి దిగడం ఖాయంగా భావిస్తున్నారు. జడేజా 2022లో ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన భారత్-ఇంగ్లాండ్ టెస్టులో సెంచరీ సాధించారు. రవీంద్ర జడేజా అనుభవం ఉపయోగపడవచ్చు. కాబట్టి జడేజా స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను తీసుకువచ్చే రిస్క్‌ను జట్టు తీసుకోకపోవచ్చు. అయితే, డెష్‌కాటే ఇలా అన్నారు - 'మేము బ్యాటింగ్ లోతును కొనసాగించాలనుకుంటున్నాము, అలాగే జట్టు సమతుల్యతను కూడా కాపాడుకోవాలనుకుంటున్నాము. మా ముగ్గురు స్పిన్నర్లు చాలా బాగా బౌలింగ్ చేస్తున్నారు. వాషి (వాషింగ్టన్ సుందర్) చాలా బాగా బ్యాటింగ్ చేస్తున్నారు. కాబట్టి, ఇప్పుడు మనం ఏ కలయికను ఎంచుకోవాలో నిర్ణయించుకోవాలి.' అని అన్నారు.

ఇద్దరు స్పిన్నర్లు, ముగ్గురు పేసర్ల వ్యూహంతో ఆడవచ్చు..

గత సంవత్సరం భారత్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్ళినప్పుడు నితీష్ అద్భుతమైన బ్యాటింగ్ చేశాడు. అప్పుడు నితీష్ కుమార్ రెడ్డిని నాలుగో స్థానంలో పంపించాలని మాట్లాడారు. అయితే నాలుగో స్థానాన్ని శుభమన్ గిల్ తన స్థానంగా మార్చుకున్నాడు. మూడో స్థానంలో సాయి సుదర్శన్, ఆరో స్థానంలో కరుణ్ నాయర్ ప్రదర్శన పేలవంగా ఉంది. కాబట్టి, టీమ్ మేనేజ్‌మెంట్ ఈ ఇద్దరిలో ఒకరిని పక్కన పెట్టి నితీష్‌ను ప్రమోట్ చేయాలని కూడా ఆలోచించవచ్చు. దీనివల్ల భారత్ ఒక అదనపు బౌలర్‌ను ఆడించగలుగుతుంది. ఈ పరిస్థితిలో సుదర్శన్, కరుణ్ మధ్య ఎవరో ఒకరిని మూడో స్థానంలో పంపవచ్చు. ఆ తర్వాత నితీష్ కుమార్ ఆరో స్థానంలో రావచ్చు. ఈ లైనప్‌తో భారత్ ముగ్గురు పేస్ బౌలర్లు, ఇద్దరు స్పిన్నర్ల కలయికతో బరిలోకి దిగవచ్చు. అప్పుడు జడేజా, సుందర్, కుల్దీప్‌లలో ఎవరైనా ఇద్దరు స్పిన్నర్లు ఆడవచ్చు. ముగ్గురు పేస్ బౌలర్లు కూడా ఆడవచ్చు. భారత టీమ్ మేనేజ్‌మెంట్‌కు చాలా తర్జనభర్జనలు ఉన్నాయి. అనేక ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాల్సి ఉంటుంది. అయితే భారత జట్టు ఎలాగైనా తిరిగి పుంజుకోవాలి. మరో టెస్టు మ్యాచ్‌లో పరాజయం పాలైతే టీమిండియా సిరీస్ కోల్పోయే ప్రమాదంలో పడ్డట్లే.

భారత్ వర్సెస్ ఇంగ్లండ్ టెస్ట్ మ్యాచ్ గణాంకాలు ఇలా..

ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్-ఇంగ్లాండ్ మధ్య 8 టెస్టులు జరిగాయి. ఎనిమిదింటిలో 7 మ్యాచ్‌లు ఇంగ్లాండ్ గెలిచింది, ఒక టెస్టు డ్రా అయ్యింది. టీమిండియా గెలిస్తే, శుభమన్ గిల్ ఈ మైదానంలో టెస్టు గెలిచిన మొదటి భారత కెప్టెన్‌గా నిలవగలడు. ఎడ్జ్‌బాస్టన్‌లో పేస్ బౌలర్లు 1185 వికెట్లు తీశారు. ఈ సమయంలో వారి స్ట్రైక్ రేట్ 59.2, సగటు 29.86 గా ఉంది. స్పిన్నర్లు ఇక్కడ 424 వికెట్లు తీశారు. స్పిన్నర్ల స్ట్రైక్ రేట్ 74.3, సగటు 32.65 గా ఉంది.

రెండు జట్లు అంచనా:

భారత్ ప్లేయింగ్-11: శుభమన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్/కరుణ్ నాయర్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా/వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా/ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ/అర్ష్‌దీప్.

ఇంగ్లాండ్ ప్రకటించిన ప్లేయింగ్-11: జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, జోష్ టంగ్, షోయబ్ బషీర్.

# ఫౌజీ లో మిర్చి జై ని చూడబోతున్నామా?



ప్రభాస్ 'బాహుబలి'కి ముందు చేసిన సినిమాల్లో లుక్ సింపుల్ అండ్ స్వీట్‌గా ఉండేది. కానీ బాహుబలి, సాహో, రాధేశ్యామ్ ఇలా ఈ మధ్య కాలంలో చేసిన సినిమాల్లో లుక్ విభిన్నంగా ఉంటూ వచ్చింది. కానీ చాలా మంది అభిమానులు ప్రభాస్ వింటేజ్ లుక్‌ను ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా మిర్చి సినిమాలో జై పాత్రలో ప్రభాస్ లుక్‌ను ప్రతి ఒక్క అమ్మాయి ఇష్టపడుతుంది అనడంలో సందేహం లేదు. జై లాంటి అబ్బాయి తమ జీవితంలో ఉండాలని చాలా మంది అమ్మాయిలు కోరుకుంటారు. చాలా మంది అబ్బాయిలు కూడా మనలో ఒకడు జై అన్నట్లుగా ఫీల్ అవుతారు. అలాంటి జై లుక్ లో మళ్లీ ప్రభాస్ ఎప్పుడు కనిపిస్తాడు అంటూ అభిమానులు ఎదురు చూస్తున్నారు.ఎట్టకేలకు జై తరహా లుక్‌లో ప్రభాస్ కనిపించబోతున్నట్లు సమాచారం అందుతోంది. ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో చేస్తున్న 'రాజాసాబ్' సినిమాలో మాస్ లుక్‌లో కనిపించబోతున్నాడు. కానీ ఫౌజీ సినిమాలో మాత్రం కాస్త క్లాస్‌గా, వింటేజ్ లుక్‌లో ప్రభాస్ కనిపించబోతున్నాడు అంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ లుక్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో ప్రభాస్‌ను చూస్తూ ఉంటే దశాబ్ద కాలం వెనక్కి వెళ్లినట్లు ఉందని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ప్రభాస్ మిర్చిలో జై పాత్రలో ఎలా కనిపించాడో అలాగే ఈ లుక్‌లో కనిపిస్తున్నాడు అంటూ అభిమానులతో పాటు ప్రతి ఒక్కరూ అంటున్నారు.ఫౌజీ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. ఆ సినిమా షూటింగ్ సందర్భంగానే ఈ ఫోటో దిగి ఉంటాడని, ఆ ఫోటో కాస్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుందని అంటున్నారు. ఫౌజీలో ఖచ్చితంగా ఈ లుక్‌తో కనిపిస్తాడని, తద్వారా సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో ఈ సినిమా గురించి రకరకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు దర్శకుడు హను రాఘవపూడి అధికారికంగా ప్రకటన చేయడం కానీ, లుక్ రివీల్ చేయడం కానీ చేయడం లేదు. ముందు ముందు ఈ సినిమాను ఓ రేంజ్‌లో ప్రమోట్ చేస్తామని మాత్రం ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో మేకర్స్ ప్రకటించారు.ప్రభాస్‌కు జోడీగా ఈ సినిమాలో సోషల్ మీడియా ద్వారా పాపులారిటీని సొంతం చేసుకున్న ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుంది. సీతారామం సినిమా తర్వాత హను రాఘవపూడి నుంచి రాబోతున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. కచ్చితంగా పాన్ ఇండియా కంటెంట్‌తో ఈ సినిమా రూపొందించే సత్తా హను రాఘవపూడికి ఉంది. అందుకే ఈ సినిమాతో మరోసారి హను రాఘవపూడి తన సత్తా చాటబోతున్నాడు.న్యూ ఏజ్ లవ్ స్టోరీస్‌ను విభిన్నంగా చూపించడంలో హనుకి ప్రత్యేకమైన శైలి ఉంది. అందుకే ఈ సినిమాలో ప్రభాస్ లుక్‌తో పాటు, పాత్ర విషయంలోనూ అభిమానుల్లో అంచనాలు భారీగా ఉన్నాయి. రాజాసాబ్ సినిమా విడుదల వాయిదా పడుతున్న నేపథ్యంలో ఫౌజీ ముందే వస్తుందా అనే చర్చ జరుగుతోంది. ఈ ఏడాదిలో ఫౌజీ విడుదల చేయాలని ప్రభాస్ అభిమానులు కోరుతున్నారు. మరి రిలీజ్ ఎప్పుడు ఉంటుందో చూడాలి.

# పూజా ఫ్యాన్స్‌ని వాటితో సరిపెడుతుందా..?



బుట్ట బొమ్మ పూజా హెగ్దే తెలుగులో పూర్తిగా ఖాళీ అయ్యింది. మహేష్ బాబు గుంటూరు కారం నుంచి బయటకు వెళ్లడమే ఆమె చేసిన పొరపాటు అన్నట్టుగా ఆ తర్వాత ఒక్కటంటే ఒక్క ఛాన్స్ కూడా అమ్మడికి రాలేదు. పూజా హెగ్దేకి తెలుగులో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అమ్మడి గ్లామర్ షోకి ఇక్కడ ఆడియన్స్ ఫిదా అయిపోతారు. అలాంటిది తన ఫ్యాన్స్ తనను మిస్ అవుతున్నారన్న భావన అమ్మడిలో కూడా ఉంది. అందుకే పూజా హెగ్దే తన ప్రతి అప్డేట్ ని సోషల్ మీడియాలో ఉంచుతుంది.ముఖ్యంగా ఇన్ స్టా ఫోటో షూట్స్ వల్ల పూజా హెగ్దే ఎక్కువమంది ఆడియన్స్ కు రీచ్ అవుతుంది. బాలీవుడ్ లో అమ్మడు క్లిక్ అవ్వకపోయినా సౌత్ సినిమాల్లో ముఖ్యంగా తెలుగు సినిమాలు ఆమెకు స్టార్ డం తెచ్చి పెట్టాయి. టాలీవుడ్ లో స్టార్ సినిమాలు చేసిన పూజా హెగ్దే ఇక్కడ సూపర్ పాపులారిటీ సంపాధించింది. ఐతే సడెన్ గా ఆమెకు తెలుగులో కూడా అవకాశాలు రావడం ఆగిపోయాయి. దీని వెనక రీజన్ ఏదైనా సరే టాలీవుడ్ పై పూజా పెట్టుకున్న ఆశలనీ ఆవిరి అయ్యాయి.ఈమధ్యనే సూర్య సరసన రెట్రో చేసిన పూజా హెగ్దే ఆ సినిమా తనకు మంచి కంబ్యాక్ ఇస్తుందని ఆశించింది. కానీ ఆమెను ఎక్కువా కాదు కాదు పూర్తిగా ఇప్పటివరకు గ్లామర్ రోల్స్ లో చూసిన వాళ్లు సడెన్ గా డీ గ్లామర్ రోల్ అనేసరికి కాస్త షాక్ అయ్యారు. ఐతే ఆ సినిమా వల్ల పూజాకి యాడ్ అయ్యింది అయితే ఏమి లేదని చెప్పొచ్చు.రెట్రో ప్రమోషన్స్ లోనే తెలుగు నుంచి ఒక ఆఫర్ వచ్చిందని అది త్వరలో తెలుస్తుందని వెల్లడించిన పూజా హెగ్దే చూస్తుంటే ఆ ప్రాజెక్ట్ నుంచి కూడా బయటకు వెళ్లినట్టు తెలుస్తుంది. అందుకే సినిమాల అవకాశాలు వచ్చే వరకు ఫోటో షూట్స్ తో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటుంది అమ్మడు. తెలుగులో ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల హవా నడుస్తుంది కాబట్టి కొద్దిగా ప్రయత్నించి ఒక్క పాన్ ఇండియా ఛాన్స్ అందుకుంటే మళ్లీ కెరీర్ సెట్ రైట్ అవుతుందనే ఆలోచనలో ఉన్నట్టుంది పూజా హెగ్దే. అందుకే తెలుగు ఛాన్స్ కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంది. మరి ఆ ఛాన్స్ ఇచ్చేది ఎవరన్నది చూడాలి.

# తమ్ముడు కోసం హీరోయిన్ సూపర్ డెడికేషన్..!



నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు డైరెక్షన్ లో తెరకెక్కిన సినిమా తమ్ముడు. దిల్ రాజు నిర్మించిన ఈ సినిమాలో సప్తమి గౌడ, వర్ష, లయ ఇంపార్టెంట్ రోల్ లో నటించారు. ఈ సినిమాకు అజనీష్ లోక్ నాథ్ సంగీతం అందించారు. ఈ సినిమా నుంచి రిలీజైన రెండు సాంగ్స్ మూవీపై సూపర్ బజ్ ఏర్పరిచాయి. ఐతే ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా తమ్ముడు కథానాయిక సప్తమి గౌడ మీడియాతో ముచ్చటించి సినిమా గురించి మరిన్ని విషయాలు వెల్లడించారు.తమ్ముడు సినిమాలో తాను రత్న పాత్రలో నటించానన్న సప్తమి గౌడ సినిమాలో పవన్ కళ్యాణ్ అభిమానిగా కనిపిస్తానని అన్నది. కాంతార తర్వాత తనకు అలాంటి పాత్రలే వచ్చాయి ఐతే కాంతార తర్వాత శ్రీరాం వేణు తమ్ముడు కోసం అడిగారు. లుక్ టెస్ట్ చేసి ఓకే అయ్యాక డైలాగ్ వెర్షన్ చెప్పారని అన్నారు. ఐతే ఈ సినిమా కోసం తాను హార్స్ రైడింగ్ నేర్చుకున్నానని అరకులో షూటింగ్.. కొడలు,ం గుట్టల్లో హార్స్ రైడింగ్ చేశానని ఈ సినిమాకు పనిచేయడం ఒక గొప్ప ఎక్స్ పీరియన్స్ అన్నారు సప్తమి గౌడ.సినిమాలో రత్న పాత్ర నిడివి తక్కువే అయినా చాలా ఇంపార్టెంట్ అనిపిస్తుంది. హీరోతో లవ్ ట్రాక్ కూడా డిఫరెంట్ గా ఉంటుందని అన్నారు సప్తమి. అంతేకాదు రత్న క్యారెక్టర్ ద్వారా చాలా ఫన్ వస్తుందని అన్నారు. హీరో అతని సోదరి అంబరగొడుగు వచ్చినప్పుడు వారి జర్నీలో రత్న ఎలా భాగమైంది అన్నది ఆసక్తికరంగా ఉంటుందని అన్నారు సప్తమి గౌడ.తమ్ముడు సినిమాలో లయ, దిత్య, వర్ష, స్వసిక తో పాటు రత్న పాత్ర కూడా కీలకం. సినిమాలో నేను వర్ష యాక్షన్ సీన్స్ కూడా చేశాం. తమ్ముడు సినిమాలో మహిళా పాత్రలను బలంగా తెరకెక్కించారు ఆడియన్స్ అందుకు హ్యాపీగా ఫీల్ అవుతారని అన్నారు సప్తమి గౌడ.ఇక తనకు పుష్ప సినిమాలో రష్మిక పాత్ర బాగా నచ్చిందని చెప్పిన సప్తమి గౌడ అలాంటి ఆఫర్స్ వస్తే చేసేందుకు తాను సిద్ధమని అన్నారు. కాంతార తర్వాత ఆఫర్లు వచ్చినా సరైన పాత్రలు రాకపోవడం వల్లే ఎక్కువ సినిమాల్లో కనిపించలేదు. డిఫరెంట్ రోల్స్ వస్తే మాత్రం తప్పకుండా చేస్తానంటున్నారు. తెలుగులో తమ్ముడు తర్వాత మరో రెండు సినిమాలు చేస్తున్నారని చెప్పిన సప్తమి గౌడ తమిళ్, కన్నడలో కూడా సినిమాలు చేస్తున్నట్టు వెల్లడించారు

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM